అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని రహదారులు
- కంకరతేలి గుంతలమయంగా మారిన వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



కంకర తేలిన గుండాల - మాసాన్‌పల్లి రోడ్డు

గుండాల : మండలంలోని పలు గ్రామాల కు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మండలంలోని పాచిల్ల- బండకొత్తపల్లి , రామారం- వెల్మజాల, గుండాల నుంచి గంగాపురం మీదుగా, సూర్యాపేట, జనగామ మెయిన్ రోడ్డు వరకు, సీతారాంపురం గ్రామం నుంచి మరిపడిగ మీదుగా ఎస్.జే వరకు ఉన్న రోడ్లన్నీ గుంతలమయంగా మారి కంకర తేలాయి. కంకర తేలిన రోడ్లపై ప్రయాణించేందుకు వాహనదారులు నరకయాతన పడుతున్నారు. రోడ్లకు ఇరువైపులా ఏపుగా కంపచెట్లు పెరిగి రోడ్లు మూసుకుపోయాయి. కనీసం నడిచేందుకు కూడా వీలులేని దుస్థితిలో ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులైతే నిత్యం ఏదో చోట పడిపోయి గాయాల పాలవుతున్నారు. రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ఆటోలు కూడా వెళ్లని పరిస్థితి నెలకొంది. ఆయా గ్రామాల నుంచి ప్ర జలు అత్యవసర పరిస్థితుల్లో పట్టణానికి వెళ్లాలంటే వారు పడే బాధలు వర్ణనాతీతం. అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు కోరినా ఏమాత్రం ఫలితం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అధ్వానంగా ఉండే రహదారులకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్ర జలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండలంలో కంకరతేలి గుంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణించాలంటే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ధ్వంసమైన రోడ్లకు నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– దార సైదులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు

ప్రతిపాదనలు పంపాం

మండలంలో పూర్తిగా ధ్వంసమైన రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వానికి పంపాం. మండలంలో 50కి.మీ. మేర రోడ్లు దెబ్బతిన్నట్లు అంచనా వేశాం. గత ప్రభుత్వంలో మంజూరైన రోడ్లకు టెండర్లు పిలువ లేదు. మంజూరైన రోడ్లకు టెండర్లు పిలిచి పనులు సత్వరమే ప్రారంభిస్తాం.

– దామోదర్, పీఆర్‌ఏఈ

డేటా ఎంట్రీని పారదర్శకంగా నిర్వహించాలి



రాజాపేట : డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

రాజాపేట : ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువులోపులో దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్ చేయాలి

ఆలేరురూరల్ : అభయహస్తం దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి సీఎచ్.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

‘దివీస్’ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



బ్యాగులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కొండల్

చౌటుప్పల్ : విద్యారంగ అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు చిన్నం లావణ్యమల్లేష్, గుర్రం కొండల్ అన్నారు. మండల పరిధిలోని ధర్మోజిగూడెం, ఎల్లంబావి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, ప్రదానోపాధ్యాయులు విజయకుమారి, విజయమ్మ, గ్రామస్తులు మల్లేషం, బుచ్చిరెడ్డి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

14న ముగ్గుల పోటీలు

మోత్కూరు : ఈ నెల 14న ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవింద రాయుడు తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడెల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్‌రెడ్డి, సంస్థ సభ్యులు ఉప్పలయ్య, మంజుల, రాంప్రసాద్, వెంకటాచారి పాల్గొన్నారు .

చర్య తీసుకోవాలి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలోని బుడగ జంగాల కాలనీలో పాఠశాలకు, గుడి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని అక్రమించుకుని కొంతమంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆ కాలనీవాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ పి.చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వసరాసి మల్లయ్య, మత్తయ్య, ముగ్గు వెంకటేష్, మోతె వెంకటేష్, మార్కు, ఎల్లయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఈ నెల 14,15,16 తేదీల్లో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ జన్నాయికోడె అమృతమ్మ–శంకరయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో క్రీడోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శ్యంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

సంస్థాన్ నారాయణపురం: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్ ఫేయిర్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట రూరల్: అధికార దుర్వినియోగం చేశానని తనపై వచ్చిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, మల్లాపురం గ్రామ స ర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. బుధవారం గ్రామంలోని పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. నాపై వచ్చిన ఆరోపణలు నిరూపించాలని..లేదంటే నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరేందర్‌గౌడ్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి సుధీర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భువనగిరి యూనిట్ అధ్యక్షుడు తాడూరి కృష్ణయ్య, మాటూరి బాలేశ్వర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

యాదగిరిగుట్ట : కర్నాటక రాష్ట్రంలో జరిగిన అండర్ 17 జాతీయ హాకీ టోర్నమెంట్‌లో సత్తా చాటిన యాదగిరిగుట్ట మండలం లప్నానాయక్‌తండాకు చెందిన ధీరావత్ శ్రావణిని బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ధీరావత్ మోహన్‌నాయక్, సురేష్, నరేష్, ఆజ్మీర సురేష్, రవికాంత్, రణధీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

బీబీనగర్ : హైమస్ గ్రంధికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుధవారం మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, బాలకృష్ణ, వెంకటేశ్‌గౌడ్ ఉన్నారు.

రామన్నపేట: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని రామన్నపేట ఎంపీటీసీ వనం హర్షిని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్‌లు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు అవసరమైన రోడ్లు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని వారు మంత్రిని కోరినట్లు తెలిపారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



చౌటుప్పల్ : ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం ఆయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందాడి వెంకట్ రెడ్డి, చిగురుపల్లి చంద్రయ్య, వడ్డెబోయిన వెంకటేష్, లింగాల రవీందర్, ఎంపీటీసీ సామల వెంకటేష్, సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, ఫణిందర్, శ్రీనివాస శాస్త్రి, విఠల్ రఘురామయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

తుర్కపల్లి: మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీ రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోదుమ కుంట పోశయ్య, కుమారస్వామి, వెంకటేశం, స్వామి, శ్రీనివాస్, జహంగీర్, ముత్యాలు, బిక్షపతి, కృష్ణ, మహేందర్, లచ్చయ్య, శ్రీశైలం, సత్తయ్య, రాములు, నర్సింహులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలను బుధవారం ఊరేగించారు. అనంతరం రామ భక్తులు ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితతో పాటు వార్డు సభ్యుడు కోరె మల్లేశం, గ్రామస్తులు మజ్జిగ నరేష్, ఎలగందుల శ్రీనువాస్, కోరె అశోక్, లోడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని పలు కాలనీల్లో బుధవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు . ఆయా కార్యక్రమాల్లో భీమిడి మోహన్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసోజు లింగాచారి, నాంపల్లి అంజయ్య, వంగాల రాము, కంచర్ల వెంకట్‌రెడ్డి, చింతల మహిపాల్‌రెడ్డి, కాసోజు కనకాచారి, మధుచారి, ఒర్సు రాజు, శివకుమార్, వెంకటేష్, మురళి, నాగరాజు, పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, సంయోజక్ గుంటి సతీష్‌కుమార్, సభ్యులు కోటేష్, రమేష్, ఉదయ్‌కుమార్, కిషన్, ఉపేందర్, యాదగిరి, శ్రీకాంత్, నగేష్, భిక్షం, రాజు పాల్గొన్నారు.

రామన్నపేట: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీ గొరిగె నర్సింహ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి ఆధ్వర్యంలో అక్షింతల కలశాలను ఊరేగింపు చేసి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ మోటే లక్ష్మణ్, మిర్యాల మల్లేష్, సిందం లింగయ్య, ఈతాపుల క్రాంతి కుమార్, గోలుసుల ప్రసాద్, మోటె మల్లేష్, బండ లింగస్వామి, మోటే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



యాదగిరిగిరిగుట్ట : ఆర్థికసాయం అందజేస్తున్న పాపట్ల నరహరి

మోత్కూరు : మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ రవ్వ వేణు ఇటీవల మృతి చెందారు. జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రవ్వ వేణు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి రూ.11,100 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు చీమల వీరస్వామి, చేపూరి అనిల్, గుండు శ్రీను, గొడిశాల రమేష్, రాము, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 3వ వార్డుకు చెందిన గొటి ప్రమీల, 5వ వార్డుకు చెందిన దండ్ల యాదగిరిలు ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబాలకు బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, సామాజిక వేత్త తాళ్ల రాంరెడ్డిలు వేర్వేరుగా బుధవారం పరామర్శించారు. అనంతరం గొటి ప్రమీల కుటుంబానికి పాపట్ల నరహరి రూ. 5వేలు, దండ్ల యాదగిరి కుటుంబానికి తాళ్ల రాంరెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సదానందం , మోత్కుపల్లి భాస్కర్, బూడిద స్వామి, గొటి రాములు, గొటి గణేష్ తదితరులున్నారు.

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న పోతరాజు కిష్టయ్య సతీమణి లక్ష్మమ్మ బుధవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ పరామర్శించి రూ.5000, ఉపసర్పంచ్ సిద్దారెడ్డి రూ.3000 వేల ఆర్థికసాయం అందజేశారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బోగారం ఊశయ్య, బోగారం ఎల్లయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బీజేపీ జిల్లా నాయకుడు సీఎస్ రెడ్డి బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించి చెరో రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆవుల భిక్షపతి, రాం చెందర్, ప్రమోద్ కుమార్, రాం దాసు, మల్లయ్య, నారాయణ, మల్లేశం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ గ్రామంలోని కాట్రోత్ బాలజీ మృతి ఇటీవల చెందాడు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను ఎంపీటీసీ శివరాత్రి కవితవిద్యాసాగర్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని శివాజి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోరె మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో శివాజి విగ్రహ ఏర్పాటుకు బుధవారం పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి రూ. 20వేలు, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ రూ. 30వేలు, పీఏసీఎస్ డైరక్టర్ రూ. 11వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరె మహేష్, వినయ్, రాజు, సోమేశ్వర్, మణికంఠ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇప్పించాలని వినతి

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కొందరు అక్రమించుకున్నారని ఆ భూములను తిరిగి తమకు ఇప్పించాలని కోరుతూ పలువురు బాధితులు బుధవారం ఎమ్మె ల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుశీల, వినోద, ఆండాలు, మణెమ్మ, బాలమ్మ, లక్ష్మి, మల్లమ్మ, బాలమ్మ, చంద్రమ్మ, లక్ష్మి, రామక్క, ఎల్లయ్య, నర్సమ్మ, ఉప్పలమ్మ, బాలలక్ష్మి, బాలమ్మ పలువురు బాధితులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



బాలింతకు చీర అందజేస్తున్న జిల్లా మహిళా సాధికారత బృందం

భువనగిరి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా సంక్షేమ ఇన్‌చార్జ్ అధికారిణి అన్నపూర్ణ, సీడీపీఓ రేకల స్వరాజ్యం అన్నారు. పట్టణ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం బేటి బచావో – బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఆడ బిడ్డకు జన్మనించిన బాలింతను సన్మానించారు. ఈ సందర్భంగా చీరలు, ప్రాకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రిఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాస్,కవిత, సూపర్‌వైజర్లు పద్మ, నర్మద, కో ఆర్డినేటర్ హర్ష పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, మహిళా సాధికారత బృందం సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత సమస్యలపై తనకు అవగాహన ఉందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సభా వేదికపై హోదాతో కూడిన నేమ్ ప్లేట్లను ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డిని ఆదేశించారు. మండలంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మంత్రులను కోరతానన్నారు. మండలంలో గత ప్రభుత్వం ఇచ్చిన గొర్రెల పంపిణీకి సంబంధించిన వివరాలను ఇవ్వాలని పశు వైద్యాధికారి వల్లాల సంతోష్‌ను ఆదేశించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను సన్మానించారు. సమావేశంలో తహసీల్దార్ రాంప్రసాద్, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, వెటర్నరీ ఏడీ మోతిరామ్‌నాయక్, ఏఓ కె.స్వప్న, సీడీపీఓ జ్యోత్స్న, ఎం.హేమంత్‌కుమార్, ఏఈలు శ్రీనివాస్, వెంకటేష్, మెంట స్వామి, సంతోష్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎంపీవో రవూఫ్‌అలీ, ఎక్సైజ్ ఎస్‌ఐ రాంబాబు, హార్టికల్చర్ క్లస్టర్ ఆఫీసర్ ఎస్.కె.నసీమా, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

55 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాల లోపు ఉన్న వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు పలువురు వీఆర్ఏలు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వీఆర్ఏలు బోళ్ల సాయిలు, దొంతరబోయిన వెంకటయ్య, బత్తిని వెంకటేష్, బుచ్చయ్య, యాదగిరి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలని వినతి

సర్పంచ్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 31తో సర్పంచ్‌ల కాల పరిమితి ముగుస్తుందని, ఎన్నికలు జరిగేంత వరకు సర్పంచ్‌లకు అధికారాలు ఇవ్వాలని, సంవత్సరం పాటు పదవి కాలాన్ని పొడిగించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య, కార్యదర్శి పేలపూడి మధు, సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, అండెం రజితారాజిరెడ్డి, ఎలుగు శోభ, సోమయ్య, ఉప్పల లక్ష్మమ్మ, యాదయ్య, వర్రె కవితశ్రీనివాసులు, దండబోయిన మల్లేష్, బత్తిని తిరుమలేష్ పాల్గొన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

అడ్డగూడూరు : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కోటమర్తి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. మానాయికుంట గ్రామం నుంచి జానకీపురం వరకు బీటీ రోడ్డు మర్మతులు చేయిస్తానన్నారు. సర్పంచ్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య , ఎంపీడీఓ చంద్రమౌళి, సింగిల్ విండో చైర్మన్ మందుల సామేల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



రాజాపేట : విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడుతున్న పీవీ శ్యాంసుందర్ రావు

రాజాపేట : సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా , పీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాంగా నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోదీ నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పాతంశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కస్తూరి మాధురి, సిద్దేశ్వర్, మేక రమేష్, గాండ్ల నర్సింగరావు, బూర్గు రాణి, నళిని, జెన్న సిద్దులు, బీరప్ప, మధు, శంకర్ పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఆలేరురూరల్ : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాసరి మల్లేషం, పోతంశెట్టి రవీందర్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, రాఘవుల నరేందర్, కస్తూరి మాధవి, లక్ష్మి, రాణి, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



మోటకొండూర్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

మోత్కూరు: మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జాలిగామ రాంమోహ్మన్‌రావు, ధర్మారపు వెంకటయ్య, సోమరాజ్, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, రవి, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ న్యూ ఇయర్ క్యాలెండర్‌ను బుధవారం పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ సభ్యులు బూర్గ మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు, రమేష్, పరమేశ్వర్, ఎం మాధవి, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు.

మోటకొండూర్: మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొగ్రెసివ్ రికగ్నైజ్‌డ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్, ఉమాశేఖర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం ఎస్ఐ నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, బీరప్ప, సైదులు, లక్ష్మయ్య కేశవరెడ్డి, పాండు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



మాట్లాడుతున్న డీఈఓ నారాయణరెడ్డి

మోత్కూరు : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈఓ నారాయణరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు

సంస్థాన్ నారాయణపురం: బెల్టు షాపులు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాఘవేంద్ర హెచ్చరించారు. బుధవారం పలువురు బెల్టు షాపుల యజమానులను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్టు షాపులకు మద్యం అమ్మిన వైన్స్‌లపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బుర్ర రమేష్‌కు మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, బుర్ర నర్సింహ, వెలిమినేటి సురేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

రామన్నపేట: మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు నగర సంకీర్తన నిర్వహించారు. అంతముందుకు ఆలయంలోని మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి పాశురాలను పఠించారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మినర్సింహ్మా, ఆలయ చైర్మన్ రాపోలు స్వామి, కట్ట దశరథరెడ్డి, అంజయ్య, జంగయ్య, సత్యనారాయణ, శ్రీరాములు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

భువనగిరి రూరల్ : మండలంలోని గౌస్ నగర్ గ్రామంలోని పంచ తనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భగత్ యూత్ మాజీ అధ్యక్షుడు పాక జహంగీర్ యాదవ్, శివ స్వాముల బృందం సభ్యులు నరసింహ యాదవ్, రాగిరి బాలరాజు గౌడ్, నల్ల మాస ప్రసాద్ గౌడ్, పాక మహేష్ యాదవ్, భూషబోయిన మహేష్ యాదవ్, నల్లమసు మహేందర్, రాగిర్ బాలకష్ణ, పాక శ్రీకాంత్, భూష బోయిన సాయి, గడసందుల సత్తయ్య, రాగీరు కృష్ణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

ఆత్మకూరు(ఎం): క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎస్ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని పుల్లాయిగూడెంలో క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు పొన్నగాని రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థం బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి సహకారంతో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెసరు గిరిజ, రిటైర్డ్ ఆర్మీ సుభాష్‌రెడ్డి, ఆర్గనైజర్ ఎస్. మహేష్, బి. మహేష్, ఎన్. మహేష్, పి. సూర్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్తలు అశోక్, బుచ్చయ్య లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి బుధవారం మృతుడి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో పబ్బతి మల్లేశం , యాదగిరి, నకిరేకంటి బాలయ్య, రాఘవరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

గుత్తా నర్సిరెడ్డికి ..

రామన్నపేట: గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని నిధాన్‌పల్లి గ్రామ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డిని బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఆయన వెంట నార్మాక్ మాజీ చైర్మన్ గంగుల క్రిష్టారెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్, సత్తిరెడ్డి, వెంకట్‌రాజీరెడ్డి, పూస బాలకిషన్ తదితరులు ఉన్నారు.